బీసీఏ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 29: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ ప్రాక్టికల్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ పరీక్షలను వచ్చే నెల 7 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఈ, ఎంటెక్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈ, ఎంటెక్ మూడో సెమిస్టర్ రెగ్యులర్, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11లోగా సబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. ఎంఈడీ రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11లోగా, రూ.200 అపరాధ రుసుముతో 12లోగా చెల్లించవచ్చని చెప్పారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (బీడీ, ఎల్‌డీ, హెచ్ఐ, ఏఎస్‌డీ) రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 14లోగా, రూ.200 అపరాధ రుసుముతో 16లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఏఎంఎస్ కళాశాల) పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి వచ్చే నెల 8లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరు వారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 14లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జోషి కాంపౌండ్‌లో కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

టీఆర్టీ పార్క్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన అనంతరం వ్యాయామం చేస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, చిత్రంలో కార్పొరేటర్ సామల హేమ తదితరులు

ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ శంకుస్థాపన

సికింద్రాబాద్,అక్టోబర్ 29 : సికింద్రాబాద్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సీతాఫల్‌మండి ప్రభుత్వ కాలేజీ భవనాల నిర్మాణానికి నిధుల కొరత ఎదురు కావడం శోచనీయమని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. జోషీ కాంపౌండ్‌లో దాదాపు రూ.33 లక్షల ఖర్చుతో సీసీ రోడ్డు పనులు, టీఆర్టీ కాలనీ పార్కులో రూ.7 లక్షలతో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలు, అభివృద్ధి పనులను తాము చేపడుతున్నామన్నారు. ప్రొటోకాల్ నిబంధనలు పాటించకపోవడం సరికాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, బీఆర్ఎస్ పార్టీ నేతలు గరికపాటి చంద్రశేఖర్, కరాటే రాజు, జోషి కాంపౌండ్ అధ్యక్షుడు రాజా సుందర్, ప్రధాన కార్యదర్శి సుభాష్, టీఆర్టీ కాలనీ సంఘం నేతలు జుగ్గు శేఖర్, రాజేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ

ముషీరాబాద్, అక్టోబర్ 29: పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులను ఆదుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆజాద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యానగర్‌లోకి మార్క్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన రూ. 6,350 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. విద్యారంగాన్ని గాడిలో పెడుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భాస్కర్, నరేందర్, అనిల్, సాయి, అఖిల్, సురేష్, సంధ్య, వెంకటేశ్, అజయ్, గణేష్, అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మ్యారేజ్ బ్యూరోలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

సర్టిఫికెట్లు అందజేస్తున్న అధ్యక్షుడు హరినాథ్ గౌడ్

చిక్కడపల్లి,అక్టోబర్ 29: మ్యారేజ్ బ్యూరోలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని గౌడ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డమీది హరినాథ్ గౌడ్ అన్నారు. మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గౌడ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు ప్రభుత్వం ఈఎస్ఐ, పీఎఫ్, ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు ఉచితంగా గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరో వైస్ చైర్మన్ ఎం.బి.అర్జున్ రావు గౌడ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొరప్పుల విజయ గౌడ్‌ను ప్రకటించారు.

డీఏ ను ఒకేసారి చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి

చిక్కడపల్లి,అక్టోబర్ 29: ప్రభుత్వం ప్రకటించిన ఒక డీఏను విడుతల వారీగా కాకుండా రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఒకే సారి చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి మాట్లాడారు. ఈహెచ్ఎస్‌ను అన్ని కార్పొరేట్ దవాఖానల్లో అమలు చేయాలన్నారు. వెల్‌నెస్ సెంటర్లల్లో వైద్యులు సరిగ్గా ఉండడం లేదని, బీపీ మందులు కూడా అందించడం లేదని వాపోయారు.రిటైడ్ ఉద్యోలందరికీ నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ విషయంలో ప్రభు త్వం కొత్త సంవత్సరంలో ప్రకటించాలని సెక్రటరీ జనరల్ చంద్ర శేఖర్. ప్రభాకర్, సీతారామయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 29 : పోలీస్ సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గోపాలపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, పోలీస్‌స్టేషన్‌లో వాడే పరికరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ...విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద, రోడ్డు దాటేటప్పుడు పాటించాల్సిన నియమాలు, ఏవిధమైన జాగ్ర త్తలను తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఏఎస్ శ్రీ జాన్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దిల్‌ఖుష్‌నగర్ బస్తీవాసులతో బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్

దిల్‌ఖుష్‌నగర్ బస్తీ వాసులతో చర్చిస్తున్న బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి

కంటోన్మెంట్, అక్టోబర్ 29: బస్తీల్లు, కాలనీల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని బస్తీవాసులకు బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి సూచించారు. ఈమేరకు మంగళవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని దిల్‌ఖుష్‌నగర్ బస్తీవాసులతో పోలీస్ సిబ్బందితో కలిసి బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి సమావేశమయ్యారు. కొంత కాలంగ ఈ ప్రాంతంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుర్తింపు కార్డు లేనివారు వస్తుండటంతో పాటు ఇక్కడ స్థిరపడాలని చూస్తున్నారని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో స్థానికులను అప్రమత్తం చేయడానికి బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి రెండు రోజులుగా ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తవారు అనుమానితులు కనిపిస్తే ముందుగా వారి గుర్తింపు కార్డును అడిగి వివరాలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలోకి ఇండ్ల అద్దె కోసం వస్తే వారి పూర్తి వివరాలు సేకరించడంతో పాటు ఆధార్ కార్డును పరిశీలించాలన్నారు. అవసరమైతే పోలీసులను సంప్రదించిన తరువాత అద్దెకు ఇవ్వాలని సూచించారు.

అవినీతిని నిర్మూలించాలంటూ.. జాతీయ విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా పవర్‌గ్రిడ్ సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం చీఫ్ జనరల్ మేనేజర్ అభిలేశ్ పాఠక్ సంస్థలోని అధికారులు, ఉద్యోగుల చేత ప్రమాణం చేయించి, 2024 విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజి చీఫ్ సెక్రటరీ మోహన్ కందా మాట్లాడుతూ అవినీతిపై ఎలా పోరాటం చేయాలో వివరించారు. అనంతరం సంస్థ అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి అవినీతిని నిర్మూలించాలంటూ నినాదాలు చేస్తూ కవాడిగూడ ప్రధాన రహదారిలో వాకథాన్ నిర్వహించారు. – బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 29

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గడ్డమీది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్‌ను నేరుగా ఎదుర్కొలేక కాంగ్రెస్ సర్కార్ కుట్రలు చేస్తుందన్నారు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారన్నారు. – చిక్కడపల్లి,అక్టోబర్29

11న ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 29: సికింద్రాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహా సభ నూతన అధ్యక్ష పదవికి (2024-26) గాను ఎన్నిక నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షుడు మర్యాల జగదీశ్వర్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నవంబర్ 5న ఉదయం 10 నుంచి 1 గంటల వరకు వ్యక్తిగతంగా నామినేషన్ల స్వీకరణ , మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు నామినేషన్ల పరిశీలన- నిఖర జాబితా ప్రకటన, 6న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉపసంహరణలు-అనంతరం నిఖర జాబితా ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. 11న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, 5 గంటలకు కౌంటింగ్ అనంతరం ఫలితాల ప్రకటన ఉంటుందన్నారు. ఈ ఎన్నికలను సికింద్రాబాద్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

సన్మానం: హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న జె.సాయి వర్ధన్ కాంస్య పతకం సాధించిన సందర్భంగా మంగళవారం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ వివేక్ సన్మానించారు. –చిక్కడపల్లి

నేటి నుంచి ఉచిత న్యూరాలజీ కన్సల్టేషన్

అమీర్‌పేట్, అక్టోబర్ 29 : బ్రెయిన్ స్ట్రోక్ వికలాంగుడిగా లేదా మృత్యువాత పడేలా చేస్తుందని బేగంపేట్‌లోని మెడికవర్ ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శిల్పా కేసిరెడ్డి అన్నారు. ప్రపంచ స్ట్రోక్ డే ను పురస్కరించుకుని మంగళవారం ఆసుపత్రిలో స్ట్రోక్ రాకుండా ఎవరికి వారు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పా కేసిరెడ్డి మాట్లాడుతూ ..బేగంపేట్ మెడికవర్ ఆసుపత్రిలో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు ఆసుపత్రిలో ఉచిత న్యూరాలజిస్ట్ కన్సల్టేషన్ శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఓయూ వీసీకి శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎం.కుమార్‌ను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఓయూ పరిపాలనా భవనానికి మంగళవారం వచ్చిన ఆమె వీసీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిరువురూ వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి పాల్గొన్నారు. –ఉస్మానియా యూనివర్సిటీ



అభినందనలు: ఇష్టపడి చదివే ఉత్సాహం ఉండాలేగానీ... అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా చక్కటి ఫలితాలను సాధించవచ్చు. నిరుద్యోగులు గ్రంథాలయాల్లో రోజుకు 10 నుండి 12 గంటల పాటు పుస్తకాల మధ్య గడుపుతూ తమ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. భద్రాచలానికి చెందిన మెడబోయిన పృథ్వీరాజ్ కూడా అలా చదువుకుంటూ 2023 సెప్టెంబర్‌లో జేఎల్ పరీక్ష రాసిన పృథ్వీరాజ్ సోమవారం ప్రకటించిన ఫలితాల్లో మల్టీజోన్ 1లో 14వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మంగళవారం గ్రంథ పాలకులు హరిబాబు మెడబోయిన పృథ్వీరాజ్‌ను ఘనంగా సత్కరించారు. – అమీర్‌పేట్, అక్టోబర్ 29

చెత్త వేయకుండా.. ముగ్గులు సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మహ్మద్‌గూడ ప్రధాన రోడ్డులో స్థానికులు చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులు మంగళవారం చెత్త వేసే ప్రాంతాన్ని శుభ్రం చేసి ముగ్గులు వేశారు.బారికేడ్లు అడ్డుగా పెట్టారు.బ్యానర్లు కట్టి అవగాహన కల్పించారు.– సికింద్రాబాద్

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ సంపత్, సీఐ శ్రీనివాసులు

విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు వివరిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాంచందర్

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 29: ఆటోడ్రైవర్లందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్, చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు సూచించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చిలకలగూడ ప్రాంతంలో ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు కచ్చితంగా ఖాకీ చొక్కా వేసుకుని ఆటో నడిపించాలని అన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.

రోడ్డు భద్రత – నిబంధనలు పాఠ్యాంశాల్లో చేర్చాలి

బేగంపేట్: పోలీస్ సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ కేంద్రంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ ఆధ్వర్యంలో మమత హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వాడే పరికరాలు, పాటించాల్సిన నియమాలు, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. చిన్నతనం నుంచి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య, సిబ్బంది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'బృహన్నల పేట' నవల ఆవిష్కరణ

నవలను ఆవిష్కరిస్తున్న, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు జూలూరు గౌరీ శంకర్ తదితరులు

చిక్కడపల్లి,అక్టోబర్ 29: తెలుగు సాహిత్యంలో అన్ని ప్రక్రియల్లో విస్తృతంగా రచనలు చేస్తున్న నిరంతర సాహితీ సేద్యకారుడు దళిత బహుజన తాత్త్విక రచయిత సతీష్ చంద్ర అని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు జూలూరు గౌరీ శంకర్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సాయంత్రం దొడ్డి కొమరయ్య హాల్లో సతీష్ చందర్ రాసిన 'బృహన్నల పేట' నవలను ప్రముఖ రచయిత సన్నిధానం నరసింహ శర్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ సమాజాన్ని అట్టడుగు పొరల నుంచి అన్ని కోణాల్లో విశ్లేషిస్తూ రచనలు చేస్తున్న ఈ కాలం జాషువాగా సతీష్ చందర్ సాహిత్య చరిత్రలో నిలిచిపోతారన్నారు. పురుషులు మహిళలపై చేస్తున్న దాడులు, గ్యాంగ్ రేపులపై వ్యంగ్య రచనతో ఎక్కు పెట్టిన సామాజిక మహాస్త్రంగా బృహన్నపేట నవలను రచించారన్నారు. ఈ కార్యక్రమంలో నవల రచయిత, సీనియర్ సంపాదకులు సతీష్ చందర్, రచయిత కుప్పిలి పద్మ, ఏపీ జర్నలిజం కాలేజీ కరస్పాండెంట్ గౌరీ చందర్,అధ్యాపకులు పాల్గొన్నారు.

క్యాన్సర్ లక్షణాలపై అవగాహన పెంచుకోవాలి

క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, చిత్రంలో కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి తదితరులు

అడ్డగుట్ట/బేగంపేట్, అక్టోబర్ 29 : ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ చికిత్స సులభం అవుతుందని వైద్యులు సూచించారు. జనహిత సేవా ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్, ఎంఎన్‌జే అంకాలజీ అండ్ రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అడ్డగుట్టలోని సీడీ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన శిబిరాన్ని కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ అధ్యక్షుడు చందన్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి అంకాలాజీ విభాగం వైద్యులు డాక్టర్ భవ్య, డాక్టర్ నిఖిత మాట్లాడుతూ.. 22 ఏండ్లు నిండిన మహిళలు ప్రతి మూడేండ్లకోసారి గర్భాశయ పరీక్షలు ,45 ఏండ్లు నిండిన మహిళలు ప్రతి ఐదేండ్లకోసారి రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ శిబిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ కార్యదర్శి ప్రవీణేంద్రరావు, కోశాధికారి డాక్టర్ జీఎస్ఎస్.ప్రకాశ్, జి.వసుంధర, డాక్టర్ దివాకర్‌రెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు ఎస్.నర్సింహమూర్తి, వెంకట నారాయణ, నర్సింగ్‌రావు, ఎంఎన్‌జే దవాఖాన క్యాంప్ కోఆర్డినేటర్ సీఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

బేగంపేట్ సన్‌షైన్ ఆసుపత్రిలో..

వరల్డ్ స్ట్రోక్ డే ను పురస్కరించుకొని బేగంపేట్ సన్‌షైన్ ఆసుపత్రిలో స్ట్రోక్ లక్షణాలు గుర్తించడం –సకాలంలో వైద్య సేవలు ఎలా తీసుకోవాలనే అంశాలు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యూరో ఫిజిషియన్ డాక్టర్ సీహెచ్ గోపాల్,వినోద్ కుమార్, నివేదిత, సాయిచంద్రలు స్ట్రోక్ లక్షణాలు ఎలా ఉంటాయి, ఎలా గుర్తించాలనే అంశాలను క్షుణ్ణంగా వివరించారు.

మజ్దూర్ యూనియన్‌లో చేరికలు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 29: ట్రాక్ మెన్‌ల సంక్షేమం కోసం మజ్దూర్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్. శంకర్‌రావు అన్నారు. మంగళవారం మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ రవీందర్ ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంమూర్తి, జనరల్ సెక్ర టరీ ప్రభాకర్, నాయకులు సురేష్‌లు జోసల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సిహెచ్. శంకర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్ సమక్షంలో మజ్దూర్ యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్, సిసిఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, కోశాధికారి నర్సింహారెడ్డి, సెక్రటరీ సమ్మయ్య,